నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
8 పేజీలు | మంగళవారం | నవంబర్ 21,2023 | www.navatelangana.com






## ఖరీఫ్‌లో కరువు..

# రబీ ప్రశ్నార్థకం..!



- ఎండిన పంటలు పట్టించుకోని పాలకులు.
- గత పది ఏళ్లుగా వర్షాకాలంలో మొదటిసారి ఎండిన పంటలు.
- రభి పంట రైతులకు సాగునీరు అందక ప్రశ్నార్థకంగా మారిన పదివేల ఎకరాలు

ప్రభుత్వం స్పందించి కర్ణాటక అలమట్టి డ్యామ్ నుంచి ప్రభుత్వం ఇండెంట్ పెట్టి సాగు తగునీటి కోసం టీఎంసీల నీళ్లు అడగాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తోంది. పాలకులు ఎన్నికల హడావుడిలో పడి పట్టించుకోవడం లేదు. దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే ఎన్నికల కాలం పైగా రైతులకు సాగునీరు అందకపోవడంతో మండలానికి ప్రచారం కోసం విచ్చేసే వివిధ పార్టీల నేతలకు రైతుల ద్వారా వ్యతిరేకత మొదలైంది.

నవతెలంగాణ- చిన్నంబావి

వివరాలు సీఎస్ పేజీలో...







## కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ ఎడారి లాంటిది




నవ తెలంగాణ- వనపర్తి

కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ ఎడారి లాంటిదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము అన్నారు. మిర్యాలగూడ సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగన్న గెలుపు కోసం వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) నేతల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎర్రజెండా నాయకత్వాన్ని బలపరుచుదామన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన చరిత్ర కలిగిన పార్టీ అన్నారు. భూమికోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సాగించిన పోరాటంమన్నారు. రైతులు ప్రజలు కార్మికులు విద్యార్థులు ఇలా సమస్త ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసే పార్టీ ఎర్రజెండా అని చెప్పారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీలో ఎర్రజెండాలో ప్రాతినిత్యం ఉండాలన్నారు. ఎర్రజెండాలకు సంబంధించిన ఎమ్మెల్యే అభ్యర్థులు అసెంబ్లీలో ఉండాలన్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా 19 నియోజక వర్గంలో సీపీఐ(ఎం) ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపిద్దాం అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, నాయకులు వెంకట్ రాములు, ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు సాయిలీల,భాగ్య ప్రచారంలో పాల్గొన్నారు.

# నేడు రేవంత్ రెడ్డి రాక

- నాగర్‌కర్నూలుకు ఎన్నికల ప్రచారం కోసం..
- కాంగ్రెస్ శ్రేణులను సిద్ధం చేస్తున్న నాయకులు
- సభకు జిల్లా నలుమూలల నుండి ప్రజలను తరలింపు
- ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నేడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి గెలుపును దృష్టిలో పెట్టుకొని వస్తున్న ఆయనకు స్వాగతం పలకడానికి కాంగ్రెస్ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు. బిజినపల్లి పరిధిలో జరిగే ఈ సభకు జిల్లా నలుమూలల నుండి ప్రజలను తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను తమ వైపు తిప్పుకోవడానికి ప్రతిపక్ష కాంగ్రెస్ శత విధాల ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యంగా ఈ జిల్లా నుండి ఎదిగిన నాయకుడు రేవంత్ రెడ్డి ఎంపీగా గెలిచి ఢిల్లీకి వెళ్లారు. మెజార్టీ ఎమ్మెల్యేలు గెలిస్తే తెలంగాణ ముఖ్యమంత్రి కావడం ఖాయం అనే ప్రచారం జరుగుతుంది. అందుకే జిల్లా నలుమూలల నుండి మహిళలు విద్యార్థులు యువకులు రైతులు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్సీ కూచుకున్న దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ రెడ్డి ప్రజలను అభ్యర్థిస్తున్నారు.

# సేవకుడిగా పని చేస్తా: వి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ - హన్వాడ

ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మీ అందరికీ సేవకుడిగా పని చేస్తానని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి బి ఆర్ఎస్ అభ్యర్థి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని బుద్ధారం కారం తండా దొరి తాండ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 10 ఏళ్లలో గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 24 గంటలు ఉచిత విద్యుత్ రైతు బీమా రైతు బంధు ఆసరా పెన్షన్లు అందించామన్నారు. మహిళలకు 400 కే సిలిండర్ భూమిలేని పేద మహిళలకు 3000 ప్రతినెల ఇవ్వనున్నామని అన్నారు రైతుబంధు 16 వేలకు పెంచామన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా ఒక అన్నల తమ్ముడిలా ఆదుకుంటానని అన్నారు. ప్రేమ సముద్రం ద్వారా ప్రతి చెరువును నింపి మండలానికి సాగునీరు అందిస్తానన్నారు. ఇవేకాక అనేక సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఎన్నికల అప్పుడు ఎవరో వచ్చి ఏదేదో చెప్తారని ప్రజలు మోసపోవద్దన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పి చంద్రశేఖర్ మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ సర్పంచ్ చెన్నయ్య, ఎంపీటీసీ మల్కయ్య ,మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, ఎంపీపీ బాలరాజ్,జెడ్పీటీసీ విజయనిర్మల, రమణారెడ్డి నరేందర్, మాజీ ఎంపీపీ వడ్ల శేఖర్, సింగల్ విండో వైస్ చైర్మన్ కృష్ణ యాదవ్ ,కొండలక్ష్మయ్య,కొండ బాలయ్య జంబులయ్య నాగయ్య ,ప్రజా



ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి .. బీఆర్ఎస్‌లో చేరిక



**రాజాపూర్ :** బాలనగర్ మండలంలోని ఏడు గుట్టల తండా గ్రామపంచాయతీలో సోమవారం దాదాపుగా 20 మంది కాంగ్రెస్ పార్టీని వీడి యువ నేత అభిమన్యు రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతనంగా చేరిన వారికీ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చేరినవారిలో జే. నరేష్, పీ. రెడ్యా, పీ. రాజేష్, కే.రెడ్యా, జై శ్రీను, పీ. వెంకటేష్, పీ. హాథీరామ్, వెంకటేష్, పీ రాజేష్, పీ. గణేష్, పీ. నవీన్, జే దినేష్, కే శివుడు, జె సోమ్లా, ఎన్ శ్రీధర్, జె గణేష్, జె.మోహన్‌లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమంతు, మెకానిక్ సంఘం మండల అధ్యక్షులు జె రమేష్ నాయక్ వార్డ్ మెంబర్లు , బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్



**గండీడ్ :** అసెంబ్లీ ఎన్నికల్లో బాగంగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం వేగవంతం చేసింది. సోమవారం మండలంలోని వెన్నచెడ్ గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డి సతీమణి ప్రతిమా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గడపగడపకు బీఆర్ఎస్‌ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. అభివృద్ధిని చూసి ఈ నెల30 న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరొకసారి ఎమ్మెల్యేగా మహేశ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,మాజీ జడ్పీటీసీ లక్ష్మి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్,ఎంపీటీసీ రేణుక దశరథ్,పీఏసీఎస్ సింగిల్ విండో డైరెక్టర్ రాంరెడ్డి, బల్సురు గొండ సర్పంచ్ వనజ, గ్రామ అధ్యక్షులు మాణిక్యం,కార్యకర్తలు గోవిందు, వెంకట్ రాములు, బాలరాజ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే అభివృద్ధి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి



**మిడ్జిల్ :** గతంలో ఇందిరమ్మ రాజ్యంలోనే గిరిజనులు ,పేద ప్రజలు అన్ని వర్గాల ప్రజలుఅభివృద్ధి చెందారని , తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని గిరిజనులు కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి జనంపల్లి అనిరుద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డికోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని ఈదుల బాయి తండా, గ్రామపంచాయతీ పరిధిలోని కాటన్ గడ్డ తండా, సుభ్య తండాలో, స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజలు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వానికి , ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి 10 సంవత్సరాలు అవకాశం ఇచ్చామని, గిరిజనులకు అభివృద్ధి చేసింది ఏమీ లేదు అని విమర్శించారు. గిరిజన నాయకులపై తెలంగాణ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి గిరిజనులు వేధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి అలాగే జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డికి తమ పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు, మహ్మద్ గౌస్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, ,సర్పంచ్లు ,భాస్కర్ నాయక్, జంగయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ బాస్కర్ రెడ్డి, శ్రీను నాయక్, కిసాన్ సెల్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి,కృష్ణయ్య గౌడ్,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి మాడ అశోక్, బంగారు, హరి గౌడ్, నాయకులు రఘుపతి రెడ్డి,ధర్మ నాయక్,సాయి రెడ్డి, నను నాయక్, సుదర్శన్ నాయక్, భాస్కర్ నాయక్ తదితురులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ఆత్మ గౌరవం నా నినాదం : యెన్నం



**మహబూబ్ నగర్ :** స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ఆత్మ గౌరవం నా నినాదం అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ కి ఓటు వేసి వాళ్ళను ఆదరించారు. మహబూబ్ నగర్ లో నేడు భయం నడుస్తోంది , ఆ భయాందోళనలకు దూరం చేసుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి ఆ భయాన్ని తరిమి వేయాలని అన్నారు. కేసీఆర్ 2014 లో డబుల్ బెడ్రూం ఆశ చూపి మనలను మోసం చేస్తూ వసుఉన్నాడని, మనలను ద్రోహం చేసుకొని గతంలో రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీ కి ఓటు వేసి తప్పుచేశామని పేర్కొన్నారు. కేసీఆర్ దో నెంబర్ అయితే, శ్రీనివాస్ గౌడ్ దస్ నెంబర్ అని అన్నారు. ఎవరికైనా గౌరవం వస్తుంది అంటే సహిం‌చే మనస్తత్వం వాళ్ళకు లేదని, సొంత పార్టీ వ్యక్తులకు అయినా, ఎందుకంటే ఇతరులు గౌరవంగా జీవించుట వారికి నచ్చదన్నారు. అందుకే మైనారిటీ మిత్రుడికి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి వచ్చిన, సాహసం చేసి ఎవరు కూడా ఆ సోదరుడికి కనీసం శుభాకాంక్షలు చెప్పే సాహసం కూడా చేయలేదంటేనే అర్థం చేసుకుని వారి జులుం ఎంత ఉందో అని తెలిపారు. ఇకనైనా స్వేచ్ఛ గా, స్వాతంత్ర్యం గా, ఆత్మ గౌరవంగా జీవించుట కోసం ప్రజల కలిసి కట్టుగా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మక్సూద్ ఆధ్వర్యంలో యువతీ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో యెన్నం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ పి వెంకటేష్, మారెపల్లి సురేందర్ రెడ్డి , ఫయాజ్ , మదీనా మజీద్ కౌన్సిలర్ మోయిన్ అలి, షకీల్ , సయ్యద్ తాకీర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, మక్సూద్, మాజీ సైనికుడు, యం ఆర్ కె రెడ్డి, జాహంగిర్ , తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కవులకు జాతీయ పురస్కారాలు

**నవ తెలంగాణ- మహబూబ్ నగర్**



పాలమూరు జిల్లాకు చెందిన కవులు కోట్ల వేంకటేశ్వరరెడ్డి, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ లు విమల సాహితి సమితి జాతీయ సాహిత్య పురస్కారాలు అందుకున్నారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో డాక్టర్ జెల్ది విద్యాధర్ రావు రచించిన “ తోటమాలి మాలిమి ” పుస్త కావిష్కరణ సందర్భంగా నిర్వహించిన జాతీయ సాహి త్య పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈ పురస్కారాలను అందుకున్నారు. కోట్ల వేంకటే శ్వరరెడ్డి విమల సాహితీ సమితి జీవన సాఫల్య పురస్కారాన్ని, జాతీయ సాహిత్య పురస్కారాన్ని డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ అందుకున్నారు. సాహిత్యరంగంలో చేస్తున్న విశిష్టసేవలను గుర్తించి విమల సాహితి సమితి జాతీయ పురస్కారాలను జిల్లా కవులకు అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జెల్ది విద్యాధర్‌రావు తెలిపారు. ఈ జాతీయ పురస్కారాలను పద్మశ్రీ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్, ప్రజా వాగ్గేయ కారులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, గోరటి ఎంకన్న గార్లచే అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విమల సాహితీ సమితి అధ్యక్షులు డాక్టర్ జెల్ది విద్యాధర్ రావు ఐ.ఆర్.ఎస్, కళారత్న బిక్కి క్రిష్ణ, డాక్టర్ కోయి కోటేశ్వరరావు, ప్రొఫెసర్ జి.వి.రత్నాకర్, ప్రముఖ కవి పెద్దూరి వెంకటదాసు, కవయిత్రులు రోహిణి వంజారి, మంజుల సూర్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవులను పలువురు కవులు, రచయితలు అభినందనలు తెలిపారు.

## ఆర్థిక సాయం



**మిడ్జిల్ :** మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన ఒకే రోజు భార్యాభర్తలు వీఆర్ఏ రాములు భార్య శాంతమ్మ, ఆదివారం మృతి చెందారు. స్థానిక నాయకులతో సమాచారం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బాధిత కుటుంబాలకు రూ.5000లు ఆర్థిక సహాయాన్ని, స్థానిక నాయకులు శ్రీనివాసులు, వెంకటయ్య, యాదయ్య ,సుకుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. వాడియాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డల విజయకుమార్ రూ.10 వేల రూపాయలను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాములు, మాదారం మల్లయ్య ,మంగలి రమేష్, రామ్ గౌడు, రసీదు ,తిరుపతయ్య, బీర్ల మల్లయ్య, బసవరాజు , జంగయ్య, సమద్ , నసీరు, బసవరాజు, తేజ , తదితరులు ఉన్నారు.

## సీఎం సభ కోసం జనం ఎదురుచూపు



**మహబూబ్ నగర్ :** ఈ నెల 22న సీఎం సభకు నియోజకవర్గ నుంచి పెద్దఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని... ఆయన ప్రసంగం మీద ఎందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారని మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. సోమవారం ఈ నెల 22న మహబూబ్ నగర్ బాయ్స్ జూనియర్ కళాశాల గ్రౌండ్స్ లో... అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను మాజీ మంత్రి పీ. చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ తో కలిసి మంత్రి పరిశీలించారు. జూనియర్ కళాశాలలో ముమ్మరంగా సాగుతున్న వేదిక పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ పార్టీకి మరోసారి పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు ఈ ప్రాంతాన్ని తీవ్రంగా నిర్లక్ష్యానికి గురి చేశాయని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కవని... ప్రజలు ఏకపక్షంగా కారు గుర్తుకే ఓటేసి అభివృద్ధికి మరోసారి పట్టం కడతారని చెప్పారు.

## ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్ల పరిశీలన

- పట్నం మహేందర్ రెడ్డి

**కోస్గి :** కొడంగల్ నియోజకవర్గంలోని కొస్గి మున్సిపల్ కేంద్రంలో ఈ 22 న జరగనున్న బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణ ఏర్పాట్లను జల వనరులు, భూగర్భ గనుల శాఖామంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిలు సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడోసారి సీఎం కేసీఆర్‌ను గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని, ఇప్పటికే అన్నీ సర్వేలు బీఆర్ఎస్ పార్టీకే అనుకూలంగా ఉన్నాయని ప్రజల మనసులో రాబోయే 20 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకే తెలంగాణ అధికారం కట్టబెడతారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అన్ని 14 కు 14 స్థానాలు గెలుస్తామని అన్నారు, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని 8 మండలాల నుంచి దాదాపు లక్ష మంది సభకు హాజరుకానున్నారని తెలిపారు.

# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

3

# గద్వాల,నారాయణపేట

మంగళవారం | నవంబర్ 21,2023 | www.navatelangana.com


## ఆరు గ్యారెంటీలకు వారంటీ లేదు : ఎస్‌ఆర్ రెడ్డి



**నారాయణపేటటౌన్:** నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్. రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులకు దామరగిద్ద మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. పట్టణంలోని బీజేవైఎం కార్యకర్తలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు వారంటీ లేదని ఎద్దేవ చేశారు. ముచ్చటగా నియోజకవర్గ



ప్రజలు కారు గుర్తుకు ఓటేసి గ్యారెంటీగా గెలిపించి అసెంబ్లీకి పంపిస్తారని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మకూడదని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. కోయిలకొండ మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు.బీఆర్ఎస్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

- మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్



**ఊట్కూర్ :** మరోసారిగా మక్తల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలని ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , బీ ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివరామరాజు , మండల ఉపాధ్యక్షులు జగదీష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని 4. 5. 8. 9 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మక్తల్ నియోజకవర్గానికి అభివృద్ధి, బీ ఆర్ఎస్ మేనిఫెస్టోపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ ఉప సర్పంచ్ హిమాతు ల్ రెహమాన్ , వార్డ్ మెంబర్ సమీ, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్‌గౌడ్, నసీర్ ఖాన్ , నరసింహరాజు గౌడ్, ఆసిస్ , మోనప్ప , తరుణ్‌రెడ్డి , రహీం ,కోరం శివ, కృష్ణయ్య పాల్గొన్నారు.

## వీల్ చేర్లు..

**ఊట్కూర్ :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఊట్కూర్ మండలానికి 26 వీల్‌చైర్లు వచ్చినట్లు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చినట్లు తహసీల్దార్ శివ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. పోలింగ్ స్టేషన్‌ల వారీగా త్వరలోపంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేష్, ఎంఆర్ఐ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆలయం ప్రారంభోత్సవంలో బండ్లజ్యోతి



**ధరూర్ :** గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని ఉమ్మి త్యాల తండాలో సేవాలాల్ మహారాజ్ నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజరయ్యారు.తండాలలో మహిళలు గిరిజన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, భీమయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉరుకుందు, రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, సర్పంచ్, శుక్ర నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, రాజేష్, కొండన్న టీచర్ గోవిందు, నాసిర్, నరేందర్ నాయక్, వీరన్న, కృష్ణ, రవినాయక్, మేఘనాథ్ నాయక్, ధనుంజయ నాయక్, పుష్పరాజ్ నాయక్,నాయకులు ,కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**ఊట్కూర్ :** సాధారణ అసెంబ్లీ ఎన్నికలు 2023 సందర్భంగా నారాయణపేట జిల్లా జనరల్ అబ్జర్వర్ బీపీ చౌహాన్ పోలీస్ అబ్జర్వర్ డీఐజీ శ్రీ ధ్రువ్‌లు సోమవారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన పెద్ద జట్రం, బిజ్వార్ , పులిమామిడి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రజలతో ఎన్నికల సంబంధించిన పలు విషయాలపై చర్చించారు.

## మద్యం పట్టివేత

**అలంపూర్ :** మండల కేంద్రంలోని కాశీపురం మార్గంలో సోమవారం ద్విచక్ర వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా కర్నూలు జిల్లా మిడుతూరు మండలంపై పాలెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ద్విచక్ర వాహనంపై మద్యం తరలిస్తుండగా రూ.37వేల 276 రూపాయల విలువచేసే మద్యం సీసాలను, ఒక బైకును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. 11.16 లీటర్ల మద్యాన్ని, ఒక బైకును సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

- కాంగ్రెస్ గద్వాల ఎమ్మెల్యే సరిత, కాంగ్రెస్ నాయకులు





**ధరూర్ :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ కోరారు. సోమవారం గద్వాల పట్టణంలోని సీఎస్ఐ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ ఆధ్వర్యంలో బూత్ లెవల్ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు రేవన్న, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సమిష్టి కృషితో సులభంగా ఓటర్లతో బూత్ లెవల్ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. గద్వాల పట్టణంలోని 13,29వ వార్డ్ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ గడపగడప ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, గంజిపేట్ శంకర్, మధుసూదన్ బాబు, టీజేఎస్ ఆలూరు ప్రకాష్ గౌడ్, సీపీఐ ఆంజనేయులు, నల్లారెడ్డి, యూసుఫ్, ఇషాక్, ఆంజనేయులు, కృష్ణయ్య గౌడ్, కరాటే సత్యం, కౌసర్ బేగ్, నారాయణ, సతీష్,వెంకటేష్,బోయ శ్రీనివాసులు, వీరేష్,రాకేష్, హన్మంతు, రఘు, రవి, రాములు, మహిమూద్, గరడి వెంకటేష్, రాహులు, ఖలీల్, మాజీ కౌన్సిలర్లు ఎల్లప్ప, భాస్కర్ యాదవ్, నాగేంద్ర యాదవ్, తుమ్మల నరసింహ, గంజిపేట్ తిమ్మన్న, జహంగీర్, తిమోతి,గోపాల్ వర్మ,రాంపురం రాఘు,అన్వర్, గంజిపేట్ రాము, దినేష్, గోపాల్, కొత్త గణేష్, జమ్మిచేడు ఆనంద్,మోహన్ యాదవ్, జమల్, కౌసర్ బేగ్,మనోజ్, గంజి రాము, ఈశ్వర్, ఇలియాస్, కిఫాయిత్, బిసి, మోహిన్, షమీ, షాషు, ఇషాక్,అబ్జర్వర్ బాబాజాన్ ధరూర్, డాక్టర్ కావేరి, హనీఫ్,శాహజహన్ దేశాయ్, మంతేష్,గట్టుసత్యనారాయణ, అమరావాయి కృష్ణారెడ్డి, లత్తీపురం వెంకట్రామిరెడ్డి, గట్టు గౌస్, మా బాషా వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు..

**కాంగ్రెస్‌తోనే నియోజవర్గ అభివృద్ధి..**

**ఊట్కూర్ :** కాంగ్రెస్ తో నే మక్తల్ నియోజవర్గం సమగ్ర అభివృద్ధి అని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు గోపాల్ రెడ్డి , రవి, మండల నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ మణెమ్మ అన్నారు. సోమవారం మండలకేంద్రమైన ఊట్కూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఊట్కూర్ మండలకేంద్రంతో పాటు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నియోజకవర్గ యువ నాయకులు కార్తీక్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, విఘ్నేశ్వర్ రెడ్డి , లింగం, శంకర్, రవికుమార్ , జలాల్ , అశోక్ , దత్తు మాజీ ఉపసర్పంచ్ కాజామైనుద్దీన్, మహమ్మద్ హుస్సేన్ ప్రశాంత్ ఆటో షఫీ బందే నమాజ్ లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**మరికల్ :** నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కుంభం శివకుమార్ రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణికారెడ్డి విజయానికి కృషి చేయడానికి,మరికల్ మండలంలోని అప్పంపల్లి గ్రామానికి చెందిన, ధన్వాడ సింగిల్ విండో చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మండల నాయకులు సురేందర్‌రెడ్డి, ఎస్. రవితేజ, వార్డ్ మెంబర్ ఘోర కాజా, కస్నే చిన్న విజయ్, కస్నే విజయ్ కుమార్, అల్తాఫ్‌లతో పాటు 40 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. కుంభం శివకుమార్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. మరికల్ మండల అధ్యక్షులు మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న, సూర్య మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జె మల్లయ్య, గొల్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పట్టని పాలకులెందుకు..?

- గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్





**ధరూర్ :** ప్రజల సమస్యలు పట్టని పాలకులెందుకు అని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్‌పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ ప్రశ్నించారు. సోమవారం ధరూర్ మండలంలోని వామన్ పల్లి, మాల్ దొడ్డి, గుడ్డెందొడ్డి గ్రామాల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడారు. సిం హం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని అన్నారు. ఆత్మగౌరవం, విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం గద్వాల అభివృద్ధికి బంగారు బాటలు వేసుకుందామని అన్నారు.నడిగడ్డ ప్రజలు తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందు గ్రామానికి విచ్చేసిన గొంగళ్ల రంజిత్ కుమార్‌ను గ్రామస్తులు ఘన స్వాగతం పలికి గజ మా లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు పరశురాముడు, రంగస్వామి, అవనిశ్రీ, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు,కార్యదర్శిరాము,సహాయ కార్యదర్శి తిప్పన్న,వామన్‌పల్లి సర్పంచ్ ఆంజనేయులు మద్దిలేటి,నర్సిం హులు, మాల్‌దొడ్డి నాయకులు మహానంది, గుడ్డం దొడ్డి నాయకులు వెంకటేష్, రామాంజనేయులు, ఈశ్వరయ్య వీరితోపాటు మల్దకల్ మండలఅధ్యక్షులు విష్ణు, ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప పాల్గొన్నారు.

**ఇంటింటి ప్రచారం..**

ధరూర్ మండలంలోని అల్వాల్ పాడులో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ సతీమణి గొంగళ్ల సాహితమ్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గద్వాల నియోజవర్గం నుంచి బహుజన నాయకుడికి అవకాశం ఇచ్చి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగరేయటానికి పూర్తి మద్దతు తెలిపి ఆశీర్వదించాలని కోరారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా మహిళా నాయకురాలు రేణుక యాదవ్ పాల్గొన్నారు.

## దాడి చేసినవారిని అరెస్ట్ చేయాలి

- బీఎస్పీ నారాయణపేట జిల్లా ఇన్‌చార్జీ ఏలిగండ్ల వెంకటేష్

**ధన్వాడ :** బీఎస్పీ సూర్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ పై అతికిరాతకంగా కొడవళ్ళు, గొడ్డలితో దాడిచేసిన వారిని అరెస్ట్ చేయాలని బీఎస్పీ నారాయణపేట జిల్లా ఇన్‌చార్జీ ఏలిగండ్ల వెంకటేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ధన్వాడ మండల అధ్యక్షుడు కావలి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగదీష్ రెడ్డి అనుచరులు వట్టే జానయ్య యాదవ్ పై అతికిరాతకంగా దాడి చేసి చంపే ప్రయత్నం చేశారన్నారు. దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు అరవింద్,ధన్వాడ మండల మైనార్టీ కన్వీనర్ మైముద్,మండల కోఆర్డినేటర్ గుర్రం రాజు,కోశాధికారి జడల బాలరాజు, సోషల్ మీడియా ఇంచార్జీ తీర్మలేష్,ఆనంద్,భాను,నరేష్ తదితులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ నగదు

**ఉండవల్లి :** ఎన్నికల నిబంధనల మేరకు ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకుపోతున్న సొమ్మును తనిఖీ అధికారులు పట్టుకున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. 44వ జాతీయ రహదారి మీదుగా సోమవారం కర్నూల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కర్నూల్ నివాసి జింకల రమణారెడ్డి కిరాణం సరుకుల కోసం హైదరాబాద్ వెళ్తున్న తరుణంలో ఆయన వద్ద ఉన్న సొమ్ము రూ.2.97,400లకు ఆధారాలు లేకపోవడంతో పట్టుకున్న తెలిపారు.అట్టి సొమ్మును సీజేసీ ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ వీరయ్య అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ



## అభిమాన్యురెడ్డి ప్రసంగానికి జగ్న తాండవాసులు ఫిదా



**నవతెలంగాణ- రాజాపూర్**

బాలనగర్ మండలంలోని ఏడుగుట్టల గ్రామపంచాయతీలో గల జగ్నా తండాలో సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ యువనేత అభిమన్యు రెడ్డి వచ్చారు. తాండవాసులు నృత్యాలు చేస్తూ శాలువాలతో సన్మానించి ఘన ంగా ఆహ్వానించారు. అనంతరం తండా సమస్యలపై చర్చించి, బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ జనాలను ఆకట్టుకున్నారు. అభిమన్యురెడ్డి ప్రసంగానికి ఫిదా అయ్యారు. అనంతరం తండావాసులతో కలిసి డాన్స్ చేస్తూ సంబరపరిచారు. ఈ కార్యక్ర మంలో గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మణ్ నాయక్, గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు, హరిలాల్ నాయక్, యువకులు, తాండ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## బాలల హక్కులను రక్షించే బాధ్యత అందరిదీ




**నవతెలంగాణ- అచ్చంపేట**

బాల బాలికల హక్కులను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అచ్చంపేట ఐసిడిఎస్ సిడిపివో దమయంతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని హాజీపూర్ సెక్టర్ లోని నడింపల్లి గ్రామంలో కేజీబీవీ పాఠ శాలలో జాతీయ బాలల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ దమయంతి మాట్లాడుతూ.. బాలికలకు హక్కుల గురించి జీవించే హక్కు, విద్య హక్కు, రక్షణహక్కు, భాగస్వామ్యపు హక్కుల గురించి వివరించారు. బాగా చదువుకొని ఒక ఉన్నత స్థానాన్ని పొందాలి.18 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం చేసుకోవాలన్నారు. బేటి బచావో- బేటి పడవో కార్యక్రమం బాలల సంక్షేమం కోసం వారి చదువుల కోసం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకం లింగ వివక్షత, భ్రూణ హత్యలు ఆడపిల్లల లైంగిక వేధింపులకు గురికాకుండా చర్యలు తీసుకుం టామన్నారు.బాలికలకు పౌష్టికాహారము అందించడము అనే అంశాల పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కుసుమ, పాఠశాల అధ్యాపకులు, డిసిపియు సృజన, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేంద్ర, అంగన్వాడి టీచర్ లు ఉన్నారు.

## కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరిక..



**నవ తెలంగాణ- వెల్దండ**

అధికార బీఆర్ఎస్ పార్టీకి కల్వకుర్తి నియోజకవర్గంలో దెబ్బ మీద దెబ్బ పడుతుందనడంలో అతిశయోక్తి లేదు.. కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో కెసిఆర్ భారీ బహిరంగ సభ నిర్వహించిన మరుసటి రోజే వెల్దండ మండల మాజీ ఎంపీపీ విజయ , చెరుకూరు మాజీ సర్పంచ్ , ప్రస్తుత వైస్ ఎంపీపీ భర్త గోపాల్ నాయక్ , సదురుపల్లి ఉపసర్పంచ్ జక్కుల యాదమ్మ వెంకటేష్ యాదవ్ లు అధికార బి ఆర్ ఎస్ పార్టీని వీడి సోమవారం కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గ రాజకీయ కేంద్ర బిందువైన వెల్దండ మండలంలో ఇప్పటికే అధికార బీఆర్ఎస్ పార్టీ వీడి దాదాపు 20 మంది కి పైగా సర్పంచులు , ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం పాఠకులకు విధితమే.. అధికార పార్టీ నాయకులకు మండలంలో రోజుకొక్కరిగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. దీంతో అధికార బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుందని మండల వాసులు చర్చించుకుంటున్నారు.

## సభా ప్రాంగణాన్ని మెగా రెడ్డి పరిశీలన



**నవతెలంగాణ- వనపర్తి రూరల్**

మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా సభ ప్రాంగణాన్ని కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు ఈ సభకు ఎలాంటి అంతరాయం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు సభకు వచ్చే వరి కొరకు పోయే వారి కొరకు ఎలాంటి అంత రాయం లేకుండా చూసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు రేపు సభకు వచ్చేవారు తమ వాహనాలను బయటి ప్రదేశంలో నిలిపి రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఖరీఫ్‌లో కరువు.. రబీ ప్రశ్నార్థకం..!

- ఎండిన పంటలు పట్టించుకోని పాలకులు.
- గత పది ఏళ్లుగా వర్షాకాలంలో మొదటిసారి ఎండిన పంటలు.
- రభి పంట రైతులకు సాగునీరు అందక ప్రశ్నార్థకంగా మారిన పదివేల ఎకరాలు







**నవ తెలంగాణ- చిన్నంబావి**

శ్రీశైలం ప్రాజెక్టు మునక లో సర్వం కోల్పోయి ఎగువ ప్రాంతానికి వచ్చిన నిర్వాసిత గ్రామాలకు హక్కుగా రావాల్సిన జూరాల సాగునీరు అందకపోవడంతో కొల్లాపూర్ నియోజక వర్గపరిధిలోని వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి మండలాల పరిధిలోని జూరాల, బీమా చివరయకట్టు రైతులకు సాగునీరు అందక వర్షాకాలం అయినప్పటికీ ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన ఉల్లి, మొక్కజొన్న ,మిరప, వరి తదితర పంటలకు సాగునీరు అందక సుమారు 30 వేల ఎకరాల ఆయకట్టుకు పంటలు ప్రశ్నార్థకంగా మారింది. చిన్నంబావి మండల పరిధిలో కనీస చెరువులను తలపించే రిజర్వాయర్లు లేక, కాలువల ద్వారా వారబందీ పద్ధతిలో సాగునీరు అందిస్తూ వస్తున్నారు. గతంలో ఖరీఫ్లో పుష్కలంగా సాగునీరు అందేది, ప్రస్తుత%శీ% వర్షాకాలంలో నే కాలువ ద్వారా సాగునీరు అందక, పంటలు సాగు సాగు చేసిన ఎండిపోయే పరిస్థితి దాపరించింది. ఇప్పటికే ప్రారంభమైన రభి పంటకు సాగునీరు రావడం లేదు. దీంతో భూగర్భ జలాల పై ఆధార పడాల్సిన పరిస్థితి దాపురించింది. ఉమ్మడి మండలంలో ఉన్న రైతులకు జూరాల ప్రాజెక్టు ద్వారా గోపాల్ దిన్నె రిజర్వాయర్ నుండి అందాల్సిన నీళ్ళు అందకపోవడంతో కొల్లాపూర్ నియోజక వర్గంలో పలు గ్రామాలకు నీళ్ల అందక వర్షాకాలంలో మరియు వేసవి కాలంలో పంటలు పండే పరిస్థితి లేదు.సుమారు 25 వేల ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి, ఈ సంవత్సరం రెండు పంటలు పండక కరువు తాండవిస్తోంది. జూరాల ప్రాజెక్టులో నీటి నిలువ సామర్థ్యం తగ్గడంతో చివరాయకట్టు రైతులకు సాగునీరు అందక పలు ఇబ్బందులు నెలకొంటున్నాయి. ప్రభుత్వం గత మూడు ఏళ్ల క్రితం చిన్నంబావి మండల పరిధిలో జోగులాంబ బ్యారేజ్ పేరుతో వెల్టూరు గుందిమల్ల దగ్గర బ్యారేజ్ నిర్మిస్తామని హామీ ఇచ్చిన నేటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో కొల్లాపూర్ అల్లంపూర్ ప్రాంత రైతులు సాగునీరు మరియు రవాణా మార్గానికి దూరమైతున్నారు. బ్యారేజ్ నిర్మాణంతో కొల్లాపూర్ అలంపూర్ చివరి ఆయకట్టు రైతులకు పుష్కలంగా నీరు అందే అవకాశం ఉన్నప్పటికీ బ్యారేజ్ నిర్మాణం సైతం ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో కొన్ని ఏళ్లుగా ఈ ప్రాంత చివరాయ కట్ట రైతులు నష్టపోతూనే ఉన్నారు. ఇటీవల వనపర్తి జిల్లా సిపిఎం జిల్లా కమిటీ ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ఎకరాకు 50 నుంచి 70 వేల వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏది ఏమైనా సకాలంలో సాగునీరు అందించాల్సిన బిఆర్ఎస్ ప్రభుత్వ ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించి రైతులకు నష్టపరిహారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**నెల క్రితం ప్రభుత్వం స్పందించి కర్ణాటక అలమట్టి డ్యామ్ నుంచి ప్రభుత్వం ఇండెంట్ పెట్టి సాగు తగునీటి కోసం టీఎంసీల నీళ్లు అడగాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తోంది.పాలకులు ఎన్నికల హడావుడిలో పడి పట్టించుకోవడం లేదు. దీంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే ఎన్నికల కాలం పైగా రైతులకు సాగునీరు అందకపోవడంతో మండలానికి ప్రచారం కోసం విచ్చేసే వివిధ పార్టీల నేతలకు రైతుల ద్వారా వ్యతిరేకత మొదలైంది.**



## సీసీ రోడ్ల నిర్మాణం పై అధికారుల పర్యవేక్షణ కరువు.. ?

- ఇష్టానుసారంగా నాసిరికంగా నిర్మాణం..?
- కోట్ల ప్రజాధనం దుర్వినియోగం..!



**నవ తెలంగాణ - అచ్చంపేట**

పట్టణంలో 20 వార్డులు ఉన్నాయి. 34 వేల పైగా జనాభా నివాసం ఉంటున్నారు. పట్టణం రోజు రోజుకు విస్తరిస్తుంది. ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడంలో మున్సిపాలిటీ అధికారులు ఇంజనీర్లు పూర్తిగా విఫలమవుతున్నారు. వివిధ కాలనీలో 10 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నిర్మాణం చేస్తున్నారు. సీసీ రోడ్ల పైన సంబంధించిన ఇంజనీర్ల పర్యవేక్షణ కరువైంది. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇస్తాను సారంగా, నాసిరికంగా పనులు చేస్తున్నానని వివిధ వార్డుల ప్రజలు ఆరోపిస్తున్నారు. నాణ్యత గల ఇసుక కు బదులుగా కంకర మిల్లులలో లభించే వ్యర్థ పదార్థం (డస్ట్ పౌడర్)అధికంగా వినియోగిస్తున్నారని తెలుస్తుంది. ప్రజాధనంతో నిర్మించే సీసీ రోడ్లు 10 కాలాలపాటు పటిష్టంగా ఉండ వలసిన సీసీ రోడ్లు నాసికంగా నిర్మాణం చేయడంతో కొన్నాళ్లకే గుంతలు ఏర్పడే అవకాశం ఉంది. దీంతో కోట్ల ప్రజాధనం అవుతుందని పట్టణ ప్రజలు మండి పడు తున్నారు. కొన్ని వార్డులలో మంజూరైన సిసి రోడ్లను మరొక్క చోట నిర్మాణం చేస్తున్నానని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. రాజకీయం అధికారం ఉపయోగించి అధికారులను మెప్పించి ప్రజలకు ఉపయోగపడే లేని చోట సీసీ రోడ్లు నిర్మాణం చేస్తున్నారని కొన్ని కాలనీల ప్రజలు బహిర్గతంగా ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు అడిగే వారు లేరు దీంతో కాంట్రాక్టర్ తక్కువ ధరకు దొరికే నాసరికమైన సిమెంట్‌ను, కాలం చెల్లిన ముడిసరకులను వినియోగిస్తున్నానని తెలుస్తుంది. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్. వాటర్ క్యూరింగ్ కూడా సక్రమంగా చేయడం లేదు ఉదయం సాయంత్రం రెండు పూటలా 20 రోజులపాటు క్యూరింగ్ చేయవలసి ఉంటుంది కానీ ఒకటి రెండు రోజులు క్యూరింగ్ చేసి వదిలేస్తున్నారని కాలనీవాసులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి నాణ్యతగా సీసీ రోడ్లు నిర్మాణం చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



రోడ్లకు వినియోగిస్తున్న వ్యర్థ పదార్థం దస్ట్

## ఈవీఎం యంత్రాల పనితీరుపై అవగాహన కలిగి ఉండాలి : వల్లూరు క్రాంతి



**నవతెలంగాణ - జోగులాంబ గద్వాల**

ఎన్నికలను ప్రశాంతంగా ,పారదర్శకంగా నిర్వహించేందుకు పీఓ, ఏ పీఓలు ఈవీఎం యంత్రాల పనితీరు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి అన్నారు. సోమ వారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎం ఏ ఎల్ డి డిగ్రీ కళాశాలలో నిర్వహి స్తున్న శిక్షణ తరగతులకు కలెక్టర్ హాజరైయ్యారు..ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందుతున్న పి.ఓ, ఏపీఓ లు ఈవీఎం, వీవీ ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రా లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి వి ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్ మొదలు కొని పూర్తి అయ్యే వరకు బాధ్యత గా ఉండాలన్నారు. శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధు లకు సంబంధించిన అన్ని అంశాలపై పరి పూర్ణమైన అవగాహనను ఏర్ప ర్చుకోవాలని తెలిపారు. ఈ.వి.ఎంల కనెక్షన్ సరిగా చేయాలని, 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్ లు ఉంటాయన్నారు. రెండవ బ్యాలట్ యూనిట్ ఒకటవ బ్యాలట్ యూనిట్ కు , ఒకటవ బ్యాలట్ యూనిట్ నుండి వీవీప్యాట్ కి కన్నెక్ట్ చేయాలని, వీవీప్యాట్ కంట్రోల్ యూనిట్ కు కన్నెక్ట్ చేయాలని తెలిపారు. 29 వ తేదిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ ప్రియదర్శిని కళాశాల నందు సేక్టర్ వారిగా సంబంధించిన పోలింగ్ స్టేషన్ లకు ఈవీఎంలను అందచేస్తామని, లిస్టు ప్రకారం గా ఈ.వి.ఎం లు సీరియల్ నెంబర్ , పోలింగ్ స్టేషన్ కరెక్ట్ ఉన్నదో లేదో చెక్ చేసుకోవాలని తెలిపారు. ఓటర్లను ఐడి కార్డు ద్వారా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి అపుర్వే చౌహాన్, శిక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరు కలిసి కట్టుగా పని చేయాలి

- రెండేళ్లలోనే ఏదుల రిజర్వాయర్ నిర్మాణం పూర్తి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- గోపాల్పేట రేవల్లి మండలాల్లో ఎన్నికల ప్రచారం





**నవతెలంగాణ- వనపర్తి**

నియోజకవర్గంలోని ప్రజలందరూ కలిసికట్టుగా బీఆర్ఎస్ విజయం కోసం పనిచేయాలని వనపర్తి నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. గోపాల్ పేట, రేవల్లి మండ లాల్లోని తాడిపత్రి, గోపాల్ పేట, చెన్నూ రు, పాటిగడ్డ తండా, ధర్మ తండా, బుద్దారం, జంప్లా తండా, లక్ష్మి తండా, పొల్కేపాడు, కర్ణమయ్య కుంట తండా, లక్ష్మీదేవిపల్లి సాకలపల్లి, కేశంపేట, పాత తండా, కొత్త తండా, తలుపునూర్ తండా, తలుపునూర్ గ్రామాల్లో సోమ వారం ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేప ట్టారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తాను ఒకటేసారి ఎమ్మెల్యే గా గెలిచినప్పటికీ ముఖ్యమంత్రి కేసిఆర్ దేశానికి అన్నం పెట్టె రైతన్న ల శాఖ వ్యవసాయ శాఖకు మంత్రి చేశారన్నారు . దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేశామని మంత్రి చెప్పారు. జూరాలను కట్టడానికి 40 ఏండ్లు పట్టిందన్నారు. అలాంటిది రెండు సంవత్స రాలలో ఏదుల రిజర్వాయర్ ను నిర్మించామని చెప్పారు. జూరాలలో ఎన్ని నీళ్ల ఆగుతాయో అన్ని నీళ్ల ఎదుల రిజర్వాయర్ లో ఆగుతాయన్నారు. 14 ఏండ్ల కింద జెండా పట్టి విత్తనాలు చల్లి పంటలాగా గులాబీ దండు తయా రు చేశామన్నారు. వనపర్తి ని జిల్లా చేయడం వల్ల జిల్లా అధికారులు అందరు అందుబాటులోకి రావడం తో వేగంగా అభివృద్ధి పనులు జరుగు తున్నాయన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో 3 మెడికల్ కళాశాలలు ఉండేవన్నారు. తెలంగాణ ఏర్పాటు అయిన తరువాత 33 మెడ కల్ కళాశాలలు, ఎన్నో విద్యా సంస్థలను ఏర్పాట్లు చేసుకుని నిరుపేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని పనులు చేస్తున్నానన్నారు. రేపటి తరం పిల్లలకు ఉపయోగపడుతున్నప్పుడు అప్పుడు అర్థం అవుతుందన్నారు. అన్ని రాష్ట్రాల్లో వాల్మీకి బోయలను ఎస్టీలుగా ఉన్నప్పటికీ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రం బీసీలలో చేర్చి అన్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలంగాణ ఏర్పాటు అయిన తరువాతనే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితా లో చేర్చాలని చెల్లప్ప కమిషన్ వేసి అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపానన్నారు. వాల్మీకి పక్షాన నిలబడుతున్నదే తెలంగాణ ప్రభుత్వమన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజిలను, ప్రధాన రహదారి, మంచినీటి సౌకర్యం కల్పించా మన్నారు. సిఎం సహాయ నిధి, ఎల్ఓసి లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక నాయకులతో పంపించలేదన్నారు. అందరినీ ఇంటికి పిలిపించి నాకు ఉన్నంతలో అందరికి అన్నం పెట్టి ఇవ్వడం జరుగుతుందన్నారు. జరిగిన పనులు అన్ని ప్రజల కండ్ల ముందు పెట్టానని, అభివృద్ధి జరిగిందని అనిపిస్తే భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.అనంతరం మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గోపాల్ పేటను మండలం చేశామన్నారు. కరెంట్ గతంలో ఎట్లా ఉండేది సబ్ స్టేషన్ ఉన్నప్పటికి కరెంట్ సరిపోలేని పరిస్థితి ఉండేది అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత కరెంట్, సాగునీటి కష్టాలు తీరాయన్నారు.మంత్రి నిరంజన్ రెడ్డి ని కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో మంత్రి వెంట జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, నాగం తిరుపతి రెడ్డి, జెడ్పిటీసి మందపాయ్ కోటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ సంధ్య తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



**మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు**

అడ్డాకుల మండలం కనుమనూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ వాసీమా బేగం ఆధ్వర్యంలో పెద్దమందడి మండలం, పెబ్బేరు మున్సిపాలిటీ నుండి 100 మంది ముస్లిం మహిళలు గోపాల్ పేట మండలం తాడిపత్రి గ్రామంలో, మండల కేంద్రంలో టిడిపి నుండి ఆంజనేయులు నాయకులు, చెన్నూరు గ్రామంలో గౌడ సంఘం నుంచి 20 మంది రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## పోలింగ్ కేంద్రాల్లో పక్కగా ఏర్పాట్లు ఉండాలి

- ఓటర్ స్లిప్పులను ఓటర్లకు అందరికీ పంపిణీ చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



**నవతెలంగాణ-అచ్చంపేట**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అచ్చంపేట నియోజకవర్గ పరిధి లింగాల మండలంలోని అంబటిపల్లి, లింగాల బాకారం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ పర్యటించారు.ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల నెంబర్ 192,193,194,195,200,205,185 పలు పోలింగ్? కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా పోలింగ్? కేంద్రాలల్లో ఎన్నికల నిబంధనల అనుసరించి అధికారులు ఏర్పాటు చేసిన సౌకర్యాలు విద్యుత్?,ఫ్యాన్ల ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తంచేశారు.లింగాల పోలింగ్ కేంద్రంలో ర్యాంపు ఎత్తుగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ దివ్యాంగులు వీల్‌చైర్‌తో వచ్చే విధంగా తక్కువ ఎత్తులో ర్యాంపు నిర్మాణం చేపట్టాలని సూచించారు.లింగాల మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు 22వ తేదీ వరకు 100శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు.పోలింగ్? రోజు కేంద్రాలకు వచ్చే ఓటర్లకు తాగునీటి వసతి సౌకర్యాలతో పాటు మహిళలు, పురుషులకు వేరుగా టాయిలేట్లు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా వాటికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికలకోర్డు అమలు ఉండటంతో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయా కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.పోలింగ్? కేంద్రాల్లో ఓటింగ్?శాతం పెంచేలా అధికారులు చర్యలు తీసుకొవాలన్నారు.బిఎల్వోలు తమ పరిధిలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని ఆదేశించారుముఖ్యంగా యువత, మహిళ ఓటర్ల పై దృష్టి సారించాలన్నారు. పోలింగ్ రోజు ప్రతి ఓటు హక్కు కలిగిన వారంతా తమ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకొనేలా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించడంతో పాటు అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులను కలెక్టర్? హెచ్చరించారు.కలెక్టర్ వెంట లింగాల యంపిడీఓ బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించండి

- రాష్ట్ర స్థాయి ప్రత్యేక పరిశీలకులు అజయ్ వి. నాయక్
- రాష్ట్రస్థాయి ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా



**నవ తెలంగాణ- కందనూలు**

శాసనసభ ఎన్నికలలో భాగంగా పంపిణీ చేసే ఓటరు సమాచార చీటీలను జాగ్రత్తగా పంపిణీ చేయాలని, ఎన్నికల నిర్వహణలో ప్రజలతో పాటు రాజకీయ పార్టీల అభ్యర్థులకు ప్రతి సమాచారాన్ని అందజేస్తూ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా నియమించ బడిన రాష్ట్రస్థాయి ప్రత్యేక సాధారణ పరిశీలకులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ వి. నాయక్ తెలిపారు. ఇప్పటివరకు పంపిణీ చేసిన ఓటరు సమాచార చీటీలతోపాటు,ఇంకా పంపిణీ చేయాల్సిన వాటిని సక్రమంగా పంపిణీ చేసేలా చూడాలని అన్నారు. సోమవారం సాయంత్రం అయన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాలో ఈనెల 30వ తేదీన నిర్వహించనున్న శాసనసభ ఎన్నికల పోలింగ్ సంసిద్ధతపై జిల్లా పరిశీలకులు, జిల్లా కలెక్టర్ ,ఎస్ పి, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి సంతకం తీసుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు, అదే విధంగా ఫిర్యాదుల సెల్ కు వచ్చే అన్ని ఫిర్యాదులను ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేసి నిర్వహించాలని రాష్ట్ర స్థాయి ప్రత్యేక పరిశీలకులు సూచించారు.పోలింగ్ స్టేషన్లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు.రాష్ట్ర స్థాయి ప్రత్యేక పోలీస్ పరిశీలకులు, ఐపీఎస్ అధికారి దీపక్ మిశ్రా మాట్లాడుతూ.....ఎన్నికల సందర్భంగా అదనపు బలగాలను రిజర్వులో ఉంచుకోవాలని ,ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు అత్యవసర సమయంలో వినియోగించుకోనెలా పోలీస్ సిబ్బంది ఉండాలని సూచించారు. అన్ని పోలింగ్ బూతులు మ్యాపింగ్ చేయాలని, పోలింగ్ రోజున ఎక్కువ మంది ఒకే చోట గుమి కూడకుండా 144 సెక్షన్ విధించాలని, పోలింగ్ కేంద్రంలోకి ఎవరెవరిని అనుమతిస్తారో ప్రతి పోలింగ్ అధికారి ముందే తెలుసుకొని ఉండేలా అవగాహన కల్పించాలన్నారు.నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ ఎన్నికల సాధారణ పరిశీలకులు మిథిలేష్ మిశ్రా, సతీష్ కుమార్ పోలీస్ ఇలియాస్ కే పిప,ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ భేరా రామ్ చౌదరి, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, అదనపు ఎస్పీ రామేశ్వర్, రిటర్నింగ్ అధికారులు వెంకట్ రెడ్డి, గోపిరామ్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, ఎన్నికల జిల్లా నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
నాగర్ కర్నూల్
మంగళవారం | నవంబర్ 21, 2023 | www.navatelangana.com

## 'తెలంగాణలో అవినీతి ఆర్థిక దోపిడి రాజకీయాలను ఓడిద్దాం'

**బిజినేపల్లి :** మండల కేంద్రంలో ఓటు మన ప్రాథమిక హక్కు అనే రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తూ దీనిలో భాగంగానే మండలంలోని బస్టాండ్ ఆవరణంలో ఓటు విలువను ప్రజలకు తెలియజేస్తూ మేధావి వర్గమైన జాగో తెలంగాణ అంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుదీర్ఘ సమిష్టి పోరాటాల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నిలువునా పాతిపెట్టి నాటి ఉద్యమ ఆకాంక్షలు నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పూర్తిగా విఫలమైందని టిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలకు అంతులేని విగ్రహం జరిగిందని నాలుగున్నర కోట్ల జనం దశాబ్దాలు ఆకాంక్షలను కలలను వేలకోట్ల కుంభకో ణాలతో కల్వకుంట్ల కుటుంబం తనకపోయిందని తెలంగాణకు అంతులేని దుఃఖమే మిగిలిందన్నారు. కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్ (హైకోర్టు మాజీ న్యాయమూర్తి)ప్రొఫెసర్ వినాయక రెడ్డి (తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక కన్వీనర్ కాకతీయ రిటైర్డ్ ప్రొఫెసర్) ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ (సెంట్రల్ యూనివర్సిటీ) నైనాల గోవర్ధన్ (తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక సమన్వ యకర్త) ప్రో.పద్మజ షా (ఉస్మానియా విశ్వ విద్యాలయం) శంకర్ (దళిత బహుజన ఫ్రంట్ కన్వీనర్) రామకృష్ణ (పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు) కృష్ణారావు సారయ్య లింగయ్య నాయక్ కల్పన రాములు సంధ్య సౌజన్య మహమ్మద్ గౌస్ బాలు పాల్గొన్నారు.

## హోమ్ ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**కందనూలు :** హోమ్ ఓటింగ్ నిస్పక్షపాతంగా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి పి. ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం ఐడిఓ సి కార్యాలయంలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట రిటర్నింగ్ అధికారులతో హోమ్ ఓటింగ్ పై జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ తేదీలలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో ఈనెల 21, 22 తేదీల్లో అచ్చంపేట నియోజకవర్గంలో ఈనెల 23,25 తేదీల్లో నిర్వహించే హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహి చాలని ఎన్నికల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధి కారులు దీపక్ కుమార్, వెంకట్ రెడ్డి, గోపి రామ్ ఎన్నికల అధి.కారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా వరప్రసాద్ రెడ్డి

**వెల్దండ :** మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు.జిల్లా ఉపాధ్యక్షుడు పదవి అందజేసిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు వంశీ క్రిష్ణ లకు వరప్రసాద్ రెడ్డి ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## రాజేష్ రెడ్డిని గెలిపించాలి

**తిమ్మాజిపేట :** కూచు కుల్ల రాజేష్ రెడ్డి ని గెలిపించాలని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమ వారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచు కుల్ల రాజేష్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ తిమ్మాజిపేట మండల పరిధిలోని గొరిట నేరెళ్లపల్లిలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజ్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. అలాగే పోతిరెడ్డిపల్లి కోడుపర్తి అప్పాజీపల్లి గుమ్మకొండ ఆవంచ బుద్ధసముద్రం మారేపల్లి ఎదిరేపల్లి పుల్లగిరి పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. చెయ్యి గుర్తుపై ఓటు వేయాలని రాజేష్ రెడ్డి ని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మల్లయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస బహదూర్ సీనియర్ నాయకులు ఉస్మాన్ రావుఫ్, నాగసాయిలు, హర్షవర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, భాస్కర్ గౌడ్ ఎల్లారెడ్డి, అశోక్ రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీశైలం యాదవ్ ,తదితరులు ఉన్నారు.

## బహిరంగ సభ విజయవంతం చేయాలి

**బిజినేపల్లి :** మండలం కేంద్రాంలో రేపు జరగబోయే విజయభేరి భారీ బహిరంగ సభ స్థలాన్ని నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజలు అధిక మొత్తంలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుహాసిన్ రెడ్డి, డిప్యూటీ సర్పంచి మిద్దె రాములు, మాజీ సర్పంచి గంగానమోని తిరుపతయ్య ,జెడ్పిటిసి హరిచరణ్ రెడ్డి, కొండ మన్నెమ్మ, కొండ నాగేష్ ,మిద్దె సూరి, సల్కరిపేట ఎంపీటీసీ అంజి పాల్గొన్నారు

**బల్మూరు :** ఈనెల 21న అచ్చంపేట పట్టణంలో శ్యామ్స్ ఫంక్షనల్ సమీపంలో జరిగే ఎన్నికల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని, అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ అధ్యక్షతన భారీ బహిరంగ సభ జరుగుతుందని.. సభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు.

## ఓటర్ స్లిప్పులను ఓటర్లకు పంపిణీ చేయాలి : కలెక్టర్

**పెద్దకొత్తపల్లి :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కొల్లాపూర్ నియోజక వర్గ పరిధి పెద్దకొత్తపల్లి మండలంలోని పెద్దకొత్తపల్లి, పెద్ద కార్పాముల, యాపట్ల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ పి ఉదయ్‌కుమార్ పర్యటించి పరిశీలి ంచారు. ఆయా గ్రామా ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల నెంబర్ 16,17,19, 20,23, 24,28 పలు పోలింగ్ కేంద్రాల లోని ఏర్పాట్ల ను కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆకస్మికంగా తనకి చేసి పరిశీలించారు. ఆయా పోలింగ్? కేంద్రాలల్లో ఎన్నికల నిబంధనల అనుస రించి అధికారులు ఏర్పాటు చేసిన సౌకర్యాలు విద్యుత్,ఫ్యాన్ల ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని 16వ పోలింగ్ కేంద్రంలో 1292 ఓటర్లకు గాను ఇప్పటివరకు 530 ఓటర్ స్లిప్పులను,17వ పోలింగ్ కేంద్రంలో 1255 ఓటర్లకు గాను ఇప్పటివరకు 504 ఓటర్ స్లిప్పులను,19వ పోలింగ్ కేంద్రంలో 1181 ఓటర్లగాను 410 ఓటర్ స్లిప్పులు,20వ పోలింగ్ కేంద్రంలో 916 ఓటర్ల గాను 510 ఓటర్ స్లిప్పులు, పెద్ద కార్పాముల 23వ 908 ఓటర్లకు 24వ 1148 పోలింగ్ కేంద్రాల్లో 900 ఓటర్లకు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసినట్లు తాహసీల్దార్ యూసుఫ్‌అలీ కలెక్టర్ కు. వివరించారు.22వ తేదీ వరకు 100శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ సమస్యను అడిగి తెలుసుకున్నారు. విద్యా విషయంలో ఎలాంటి పొరపాటు జరిగిన క్షమించేది లేదని ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఆయన వెంట తహసీల్దార్? మహమ్మద్? యూసుఫ్ అలీ, డిటి ?వెంకటేష్,బిఎల్ఓలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీతోనే మాదిగల అభివృద్ధి సాధ్యం : వంశీకృష్ణ

**నవతెలంగాణ - ఉప్పునుంతల**

కాంగ్రెస్ పార్టీతోనే మాదిగల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఉప్పునుంతల మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో సోమ వారం కాంగ్రెస్ పార్టీ మాదిగ, ఉప కులాల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మోపతయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇద్దరు మాదిగలను ఎంపీలుగా చేశామని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల శ్రీను,పోలె రవి, మీసాల విజయ్,కొమ్ము బుచ్చిరాములు, రాజగోపాల్, బిట్టు, మాషన్న,భరత్, మైలారం వెంకటయ్య కాశన్న కృష్ణయ్య, నాయకులు, పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిలు పట్ల బాణాసంచా

**నవ తెలంగాణ- అలంపూర్**

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు కోర్టు ద్వారా రెగ్యులర్ బెయిల్ వచ్చిన సందర్భంగా సోమవారం అలంపూర్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి యస్.ఆంజనేయులు, ముజీబ్, వలి, విశ్వం, భాస్కర్, నాగరాజు, మద్దిలేటి, రంగరాజ్ యాదవ్, హోటల్ అల్లా బాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**బిజినేపల్లి :** మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామ సర్పంచ్ మొల్గర సితార టిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. సర్పంచ్ సితార ఆధ్వర్యంలో ఖానాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు మహిళలు 50 మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో సాయిల్ పల్లి సర్పంచ్ అవంతి, ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్కూరి బంగారయ్య, హనుమంత్ రెడ్డి, జగ్గం రామకృష్ణ, వంగ రమణ గౌడ్ ,మస్కూరి శేఖర్ బోనమోని, వెంకటయ్య జగ్గని కోటయ్య మద్దిలేటి ఉన్నారు.

**పెద్దకొత్తపల్లి :** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో పలువురు బీఆర్ఎస్ నాయకులుప్ పి సూర్య ప్రతాప్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేరిన వారిలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చింతకుంట శ్రీనివాస్ యాదవ్, నక్కలపల్లి గ్రామ వార్డ్ నెంబర్ శివానీల భాస్కర్, చింతకుంట వెంకటయ్య, చింతకుంట నరేష్, చింతకుంట వెంకటయ్య, బోయ లింగస్వామి, బోయ పెద్ద వెంకట స్వామి, మొల్గరా కుర్మయ్య, దేవరపాగా కృష్ణయ్య దేవర పాగా రాజు, మేకలపెద్దశ్రీను, మేకల ఈశ్వరయ్యలు తదితరులు ఉన్నారు.



## అభ్యర్థుల అకౌంట్స్ తనిఖీలు

**కందనూలు :** శాసనసభ సాధారణ ఎన్నికలలో ప్రతి అభ్యర్థి ఎన్నికల వివరాలను భారత ఎన్నికల కమిషన్ సూచించిన మార్గ దర్శకాల ప్రకారం తనిఖీలు చేయించుకోవాల్సి ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ భేరా రామ్ చౌదరి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శాసనసభ సాధారణ ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుల రసీదులు నమోదు పై అకౌంటింగ్ బృందాలతో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాసనసభ సాధారణ ఎన్నికల సమయంలో పోటీలో ఉండే అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నమోదు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు అభ్యర్థి ఖాతాల వివరాలను తప్పనిసరిగా తనిఖీలు చేయించు కోవాల్సి ఉంటుందన్నారు.కేంద్ర ఎన్నికల పరిస్థితిలకుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మూడుసార్లు నిర్వహించే అకౌంట్స్ పరిశీలన చేయించుకోకుంటే నిబంధనల ప్రకారం అనర్హులవుతారని ఆయన తెలిపారు. వివిధ పార్టీల అభ్యర్థుల ప్రతి నిధులు మొదటి అకౌంట్స్ తనిఖీలకు హాజరయ్యారు. అకౌంట్స్ అధికారులు అభ్యర్థుల అకౌంట్స్ తనిఖీలను నిర్వహించారు..

## బీఆర్ఎస్ లోకి వైస్ ఎంపీపీ చేరిక

**కోడేరు :** మండల వైస్ ఎంపీపీ కొత్త శ్రీనివాసరావు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో సోమవారం బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కేసీఆర్ నాయ కత్వంలో పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సూర్య రాజ శేఖర్ గౌడ్, తుర్కదిన్నె గ్రామ బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## బీసీ చట్టాన్ని అమలులోకి తీసుకువస్తాం

**నవతెలంగాణ- కందనూలు**

బీసీ చట్టాన్ని అమలులోకి తీసుకు వస్తామని అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దన్నోజి అరవింద్ చారి అన్నారు. నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియో జకవర్గంలో ధర్మసమాజ్ పార్టీ నుండి టార్చ్ లైట్ గుర్తుకు ఓటే యాలని సోమవారం రోజున ధర్మ సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్‌లో ప్రచారం చేశారు.ఈ ప్రచారంలో జిల్లా నాయకులు బాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో భేటీ పడావో

**నవతెలంగాణ -కందనూలు**

మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో భేటీ పడావో కార్యక్రమం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో నిర్వహించడం సోమవారం జరిగింది..వ్యాసరచన పోటీలు ,పెయింటింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అంది ంచారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు , లేబర్ఆఫీసర్ షర్ఫుద్దీన్,పోలీస్ డిపార్ట్మెంట్ నుండి వెంకటయ్య, హెల్త్ అసిస్టెంట్ పర్వతాలు , మహిళా సాధికారత కేంద్ర కో-ఆర్డినేటర్ శ్వేత, వేణుగోపాల్ ఫరీదా , క్రిష్ణవేణి పాల్గొన్నారు

## ఇద్దరు రేషన్ షాప్ డీలర్లు సస్పెండ్

**నవతెలంగాణ - ఉప్పునుంతల**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం పరిధిలో పెనిమెళ్ల గ్రామానికి చెందిన ఇద్దరు రేషన్ షాప్ డీలర్లను సస్పెండ్ చేస్తూ ఆర్డిఓ రిటర్నింగ్ అధికారి సస్పెండ్ చేస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. అధికార పార్టీకి చెందిన రాజకీయ ఎన్నికల ప్రచారంలో తిరుగుతూ ప్రచారంలో పాల్గొన్న ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు రేషన్ డీలర్లను 1) కొట్ర విజయ్, 2) అనిల్ తిరుపతయ్యలు ఈసీ ఆదేశాలను ఉల్లంఘిస్తూ ఎన్నికల ప్రచారంలో కొనసాగిన ఆధారాలుగా గుర్తించి ఫోటో వీడియోలను పరిశీలించి వాటి ఆధారంగా గుర్తించి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

## మంత్రి నిరంజన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి

**- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి**



**పెబ్బేరు :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కారు గుర్తు మీద ఓటేసి మరోసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని సింగిరెడ్డి వాసంతి అన్నారు. సోమవారం పెబ్బేరు మండలం శాఖాపూర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.5 లక్షలతో శాఖాపూర్ నుంచి చింతల వాగు వరకు పైపు కాజ్ వే బ్యాలెన్స్ పనులు, రూ కోటి 18 లక్షలతో 31 సిసి రోడ్లు, మిషన్ భగీరథ ద్వారా రూ కోటి 17 లక్షలతో 41 నెల కనెక్షన్లు, రూ 19 లక్షలతో శాఖాపూర్ నుంచి కథల్ సాబ్ దర్గా వరకు రోడ్డు నిర్మాణం అంటే ఎన్నో అభివృద్ధి పనులను ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి విడత లోనే చేయడం జరిగిందని రెండోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేయడంజరుగుతుందని వివరించారు. ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు యాదవ్, జడ్పిటిసి పెద్దింటి పద్మా వెంకటేష్, సింగిల్ విండో అధ్యక్షులు జి కోదండరామిరెడ్డి, వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి, జయప్రకాష్, సందీప్ రెడ్డి తో పాటు టిఆర్ఎస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.



## మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

**వనపర్తి :** పెద్దమందడి మండలం మణిగిళ్ల గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య అనుచరుడు వాకిటి బాలరాజు తో పాటు 300 మంది ముఖ్య నాయకులు సోమవారం గోపాల్ పేట మండలం పొల్కేపాడు గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి నిరంజన్ రెడ్డి ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య అనుచరుడు వాకిటి బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దాదాపు 20 సంవత్సరాల నుండి కీలకంగా పని చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పార్టీలో జరుగుతున్న పరిస్థితులను చూసి, నియోజకవర్గం అభివృద్ధి దిశగా అనుక్షణం పని చేస్తున్న నాయకుడు మంత్రి నిరంజన్ రెడ్డి వెంట ఉండాలని బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జెడ్పీటీసీ మంద భార్గవి కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ ప్రచారం

**ఆత్మకూర్ :** ఆత్మకూరు, అమర్ చింత మునిసిపాలిటీలలో సోమవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పట్టణంలో అన్ని వార్డులలో ప్రచారం కొనసాగింది.ఐదో వార్డ్ నందు జిల్లా నాయకులు మొగలి గంగాధర్ గౌడ్, రహమతుల్లా ఇర్లదిన్నె శ్రీనివాసులు , గాలి పంపు శ్రీనివాసులు,మరియు వివిధ వార్డులలో తులసిరాజు, గాండ్ల రఘు ,షబ్బీర్, మన్యం, రామకృష్ణ ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అమరచింత పట్టణంలోని వివిధ వార్డులలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు . ఐదో వార్డు నందు పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, యువజన అధ్యక్షుడు శ్యామ్ కుమార్, ప్రకాశం,జిల్లా కార్యదర్శి అయుబ్ ఖాన్, యువజన సంఘం అధ్యక్షులు శ్యాం కుమార్, ప్రకాశం ,మాజీ ఎంపీటీసీ తిరుమలేష్, ఎస్సీ సె ల్ నాయకులు రాజేందర్, పట్టణ కార్యదర్శి బాలరాజు, దేవరాజు, కుమ్మరి రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి సింగిల్విండో చైర్మన్

**వీపనగండ్ల :** ఉమ్మడి మండలంలోని కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, తోపాటు, ,గూడెం, బేక్యం గ్రామాల మాజీ సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్ మా వార్డ్ మెంబర్ అల్లం రవి సీనియర్ నాయకులు కాంతయ్య మియాపూర్ కు చెందిన 20 మంది, లక్ష్మీ పల్లి బి ఆర్ ఎస్ పార్టీ చెందిన పలువురు కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పగడాల శ్రీనివాస్, కొప్పునూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు, ఎన్ఆర్ఐ కొత్త కళ్యాణ్ రామ్ చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చిదంబ రెడ్డి, ఈదన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు .

## ఆత్మకూరులో రక్తదాన శిబిరం

**ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణంలో శ్రీ సత్య సాయి బాబా 98వ జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ, వివిధ గ్రామాల నుంచి 14 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, సేవాసమితి జిల్లా కోఆర్డినేటర్ కె రఘు , రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా ,కన్వీనర్ వేణుగోపాల్ ,రామకృష్ణ, నవీన్, రక్తనిధి సిబ్బంది లక్ష్మిపతి ,అలీ అహ్మద్ ,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

**వనపర్తి :** ఖిల్లా ఘనపురం మండలంలో సోమవారం ఉదయం మంత్రి నిరంజన్ రెడ్డి కూతుర్లు డాక్టర్ ప్రత్యుష, తేజశ్విని స్థానిక నాయకులతో కలిసి తిరుమలాయపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ 3 లక్షలతో పీర్ల చావిడి సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం రూ 4 లక్షలతో బస్టాండ్ షెల్టర్ నిర్మాణం, రూ 5 లక్షలతో మొగుళ్ళ కుంట తండా వద్ద పైపు కల్వర్ట్ నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని వారు వివరించారు. ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి భారి మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేశారు. వారి వెంట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**ఆత్మకురు.,** ఆత్మకూరు అమరచింత మున్సిపాలిటీ పట్టణాలలో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఇదివరకు బీఆర్ఎస్ చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. కేసీఆర్ బీమా, ప్రతి ఇంటికి ధీమా చేపట్టబోయే పథకాల వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డులో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ,కొత్తబోయ శేఖర్, రవీందర్, రియాజ్ అలీ, నాలుగో వార్డ్ లో మున్సిపల్ చైర్మన్



గాయత్రి రవికుమార్, వైఎస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, నాయకులు ఏ కురుమూర్తి , ఆరో వార్డులలోగడ్డమీద శ్రీనివాసులు, అనీ వార్డ్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అమరచింతలో. పట్టణంలో వివిధ వార్డులలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు. తొమ్మిదో వార్డు నందు మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు నరసింగ గౌడ్, వివిధ వార్డులలో పట్టణ కార్యదర్శి బాలరాజు ఎస్-ఎస్ఎల్ నాయకులు రాజేందర్ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి అశోకును అభినందించిన మంత్రి

**వనపర్తి :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వనపర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ వనపర్తి పట్టణానికి చెందిన పెబ్బేరు నుండి శబరిమల వరకు పాదయాత్ర చేపట్టిన అశోక్ ను మంత్రి నిరంజన్ రెడ్డి తన నివాసంలో సోమవారం అభినందించారు. కావాలి అశోక్ శబరిమల యాత్ర ముగించుకుని సోమవారం వనపర్తి కి వచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రం లోని మంత్రి నివాస గృహంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కావలి అశోక్



మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని 31 రోజులు పాదయాత్రగా వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు.



## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

**- రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు**

**వీపనగండ్ల :** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి. సుదర్శన్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని పుల్గర్ చర్ల, కల్వరాల్ల, గోపాల్ దీన్నే, గోవర్ధనగిరి, వల్లభాపురం, తూముకుంట, బొల్లారం పలు గ్రామాలలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలని కోరుతూ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరుగుతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే చేపట్టే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు కార్యకర్తలు వివరించి ఓట్లు అడగాలన్నారు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే కొల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధి చెందిందని రానున్న ఎన్నికల్లో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావును చేయి గుర్తుకు ఓట్లు వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పానగల్ సింగల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పెంటయ్య మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వావిలాల మదన్మోహన్రావు, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, జగదీశ్వర్ రెడ్డి, రమేష్ గౌడ్, అఖిల్ సారంగ జయప్రకాష్ చిన్నపాగ మౌలాలి భాస్కర్ రెడ్డి, నిరంజన్ గౌడ్, శివకుమార్ గౌడ్, కుమ్మరి వెంకటస్వామి, సుధాకర్ రెడ్డి, చుక్క కరుణాకర్, కమ్మరి స్వామి, ఆకుల సురేష్, ఎస్ రవీందర్ రెడ్డి, వైయస్ వెంకటయ్య, కావలి మహేష్, తదితరులు పాల్గొన్నారు

## మాక్ పోలింగ్

**పెబ్బేరు :** ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని పెబ్బేరులోని మాస్టర్ మైండ్ హై స్కూల్లో సోమవారం విద్యార్థులచే మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల్లో ఓటు హక్కును ఏ విధంగా వినియోగించుకోవాలి అనే దానిపై ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. పాఠశాలలకు చెందిన ఆరుగురు విద్యార్థులు పోలింగ్ నిర్వహణ గురించి చక్కగా ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల యాజమాన్యం లావణ్య డైరెక్టర్ రంగారెడ్డి అభినందించారు.

## హోమ్ ఓటింగ్ నిర్వహించాలి

**- ఎన్నికల పరిశీలకులు సోమేశ్ మీశ్రా**

**వనపర్తి :** పకడ్బందీగా హోమ్ ఓటింగ్ నిర్వహించాలని వనపర్తి జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు సోమేశ్మేశ్వర ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. వనపర్తి ఐ డీ ఓ సీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హెూమ్ ఓటింగ్ పై మైక్రో అబ్జర్వర్లతో జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు సోమేశ్ మిశ్రా సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 21, 22 తేదీలలో నిర్వహించే హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. హెూమ్ ఓటింగ్ పై మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ, పోలింగ్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ హెూమ్ ఓటింగ్ కోసం ఎనిమిది రూట్లలో ఎనిమిది బృందాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. హెూమ్ ఓటింగ్ నిర్వహించే అధికారులు సిబ్బంది అధికారిక హెూమ్ ఓటర్ల లిస్టును, ఎలక్షన్ మెటీరియల్ను సరిచూసుకొని వెళ్లాలని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియలో నిబంధనలు కచ్చితంగా అధికారులు పాటించాలన్నారు. హోమ్ వోటింగ్ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సురేష్, ఎన్నికల మైక్రో అబ్జర్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత కేసు నమోదు

**పెబ్బేరు :** పెబ్బేరు పురపాలక కేంద్రంలోని చెలిమిళ్ళ సమీపంలో రోడ్డు ప్రక్కన అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీష్ రెడ్డి తెలిపారు. చెలిమిళ్ళకు చెందిన కురువ శ్రీరాములు అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా దాదాపు 17వేల విలువగల 15 లీటర్ల మద్యాలో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయనపై గతంలో తహసీల్దార్ ముందు బైండోవర్ కేసు చేశామని ఎస్సై తెలిపారు.

## మేఘారెడ్డి గెలుపు కోసం
## గౌడ సంఘాల జేఏసీ విస్తృతంగా ప్రచారం

**పెబ్బేరు :** వనపర్తి జిల్లా గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా జేఏసీ చైర్మన్ ఎస్.రామన్ గౌడ నాయకత్వంలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుడా మేఘారెడ్డి విజయం కోసం పెబ్బేరు మండలం లో సుగుర్, బుడిదపాడు, ఈర్లధినే, పెంచకలపడు, బుణ్యదిపురం, రంగపురం గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డి కి తమరి అమూల్యమైన ఓటు ను వేయవలసిందిగా అభ్యర్థించారు.

## గడువులోపు ఎన్నికల ..
## ఖర్చు లెక్కలు చూయించాలి

- ఎన్నికల పరిశీలకులు సమీర్ కుమార్ ఝ



**అలంపూర్ :** అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు ఎన్నికల వ్యయ రిజిష్టర్ లలో ఖర్చు చేసిన ప్రతి రూపాయికి గడువులోగా లెక్కలు చూయించాలని ఎన్నికల పరిశీలకులు సమీర్ కుమార్ ఝ ఆదేశించారు. సోమవారం అలంపూర్ మార్కెట్ యార్డు సమావేశ పు హాల్‌లో బీఆర్ఎస్, ఐఎన్‌సీ, బీఎస్పీ, ఎఐఎస్ పీ, బీసీఐ రాజకీయ పార్టీల ప్రతినిధులను, స్వతంత్ర అభ్యర్థులను ఒక్కొక్కరిని పిలిచి ఎన్నికల వ్యయ రికార్డులను పరిశీలకులు సమీర్ కుమార్ ఝ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీసీ రిజిష్టర్ లలో అన్ని ఖర్చుల నమోదు తప్పనిసరి అని అన్నారు. సభలు, సమావేశాలు, కండువాలు, జెం డాలు, ప్రచురణా కరపత్రాలు, పూల దండలు, కుర్చీలు, టీ కాఫీ, టిఫినీలు వంటి ప్రచారానికి సంబంధించిన లెక్కలు అభ్యర్థులకు అందించిన రిజిష్టర్‌లలో నమోదు చేయాలన్నారు. అనంతరం స్ట్రాంగ్ రూమును, మెటీరియల్ రూంను పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి అక్బర్, ఎన్నికల వ్యయ అధికారులు నరేందర్ రెడ్డి, మహేష్, ఆర్ఓ చంద్రకళ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను గెలిపించండి : బీఆర్ఎస్ అభ్యర్థి



**గట్టు :** ఆలోచించి బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని అంతంపల్లి, లింగపురంలో బీఆర్ఎస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎంగా కేసీఆర్‌ని ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. గామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్‌గౌడు,ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ బాసు శ్యామల, వైస్ ఎంపీపీ సుమతి, మండల అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు నాయుడు , సర్పంచ్లు ఆంజనేయులుగౌడ్ , సూర్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, గద్వాల తిమ్మప్ప, మహేశ్వర్ రెడ్డి బజారి, శివారాం రెడ్డి, ఆలీ, రాము, మునిచంద్ర, గౌళ్ల రాముడు, అమరేష్, రామకృష్ణ నాయుడు, హనుమంతురెడ్డి, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, గట్టు మండల యూత్ అధ్యక్షుడు సంతోష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటి ప్రచారం..

**ధరూర్ :** ధరూర్ గ్రామంలోని ముస్లిం, బీసీ కాలనీలో ఇంటింటి ప్రచారంలో బాగంగా డీఅర్ .విజయ్ కుమార్ మండల కేంద్రంలోని ముస్లిం, బీసీ కాలనీలో డి అర్. విజయ్ కుమార్ ఆధర్వంలో ఇంటింటి ప్రచారం చేస్తూ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మరోసారి ఆశీర్వదించాలంటూ కోరారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.అలాగే కేటీదొడ్డి మండలంలోని గువ్వలదిన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బండ్లజ్యోతి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దౌలన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధరూర్ చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్ నా యుడు, తిరుమలరెడ్డి, వార్డ్ మెంబర్ భాస్కర్ రెడ్డి, చిరు, మార్కెట్ డైరెక్టర్ నరసింహులు మహిళా అధ్యక్షురాలు సుజాత విక్రసిం హారెడ్డి , శ్రీనివాసులు,లాజర్, తిమప్ప యూత్ ప్రధాన కార్యదర్శి సంజీవ్ స్మాట్, సత్యన్న, గోవర్ధన్ ఎస్సీ సెల్ అధ్యక్షు డు అబ్రహం, రాములు, ఈదన్న రజక సంఘం అధ్యక్షుడు రవి, వీరేష్, సురతు నాయకులు , కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

- ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు




**నవతెలంగాణ - వనపర్తి**

ఎన్నికల నిర్వహణలో ప్రజలతో పాటు పొలిటికల్ పార్టీలకు అణువంత అనుమానం రాకుండా ఎనికలను పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ వి. నాయక్ సూచించారు. సోమవారం రాష్ట్ర ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ వి.నాయక్, పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా ఉమ్మడి జిల్లాలో జిల్లాల వారీగా పర్యవేక్షిస్తూ మధ్యాహ్నం వనపర్తి జిల్లా చేరుకొని ఐ.డీ. ఒ.సీ కాన్ఫరెన్స్ హాల్లో వనపర్తి నియోజకవర్గ సాధారణ పరిశీలకులు, పోలీస్, వ్యయ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్, ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లు, చేపట్టనున్న ఏర్పాట్లపై పీపీటీ ద్వారా ప్రత్యేక పరిశీలకులకు వివరించారు. ఈవీఎంల ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్, రీసిప్షన్, ఓటింగ్ ఏర్పాట్లు, సిబ్బంది, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ల ఏర్పాటు పై కలెక్టర్ వివరించగా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు పై ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి వివరించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత క్లిష్టమైన ప్రక్రియ అని, ఎన్నికల నిర్వహ ణ పై సాధారణ ప్రజలకు గానీ, అభ్యర్థులకు గానీ అణు వంత అనుమానం లేకుండా పారదర్శకంగా నిర్వహి ంచాలని ఆదేశించారు. ప్రలోభాలు ఎక్కడ జరగను న్నాయో ముందే పసిగట్టి వాటిని ఛేదించాలని సూచి ంచారు. ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా వివరిస్తూ పోలింగ్ రోజున 144 సెక్షన్ కఠినంగా అమలు చేయాలని, ఓటు వేసినవారు, వేయడానికి వచ్చిన వారు గుంపుగా నిలబడకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీకి సూచించారు. ఏ ఒక్క పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా, పోలీస్ పరిశీలకులు రాజీవ్ మల్హోత్రా, వ్యయ పరిశీలకులు రాజేంద్ర సింగ్, రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఆదరించి.. ఆశీర్వదించండి

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణికారెడ్డి • ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం





**నారాయణపేట టౌన్ :** కాంగ్రెస్ అభ్యర్థిని ఆదరించి ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణికారెడ్డి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్‌లో నియోజకవర్గ ముదిరాజ్‌కులస్తులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి హాజరై మాట్లాడుతూ గతంలో శివకుమార్ రెడ్డి (మేనమామ) కు ముదిరాజులంతా 90శాతం మద్దతు తెలిపారని, ఇప్పుడు తనకు ఒక ఐదుశాతం పెంచి 95శాతం ముదిరాజులు మద్దతు తెలపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రతి మండలానికి ముదిరాజ్ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నారాయణపేట మాజీ డీసీసీ అధ్యక్షులు నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుంభం శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించానని, ఏనాడు అహంకారానికి పోలేదని అన్నారు. ఈ రాయచూర్ దొరను ఈనెల 30న సాగనంపాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డికి ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి కర్ణాటక రాష్ట్రం నుంచి ఎమ్మెల్సీలు మంత్రులు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేసి పార్టీ ఫిరాయింపులకు గురిచేస్తున్నారని అన్నారు. అలాంటి వ్యక్తికి రాబోవు రోజులలో తగిన గుణపాఠం ప్రజలు చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముదిరాజులు పాల్గొన్నారు.

# ఒకే రోజు భార్యాభర్తలు మృతి



**మిడ్జిల్ :** ఒకేరోజు భార్యాభర్తలు మృతి చెందిన ఘటన మండలంలోని వాడియాల గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన వీఆర్ఏ రాములు( 70), భార్య శాంతమ్మ( 65) మృతి చెం దారు. గత కొంతకాలంగా ఇద్దరు అనారోగ్యానికి గురై ఇంట్లోనే ఉండేవారని పేర్కొన్నారు. భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందడంతో గ్రామస్తులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ఉన్న ఒక కొడుకు బతుకు దెరువు కోసం హైదరాబాదులో ఉంటుండటంతో చనిపోయినట్లుగ్రామస్తులు సమాచారం కుటుంబ సభ్యులకు అందజేశారు. వారికీ కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

**బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి**

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రాములు కోరారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి టీఎన్జీవో జడ్చర్ల తాలూకా అధ్యక్షులు తిరుపతయ్య తోటి ఐదువేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యాదయ్య, శ్రీను వాసులు, రవికుమార్, మంగలి నరసింహ ,భీమయ్య, వెంకటయ్య సుకుమార్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

**వనపర్తి :** జిల్లా కేంద్రంలోని మంత్రి నివాస గృహంలో నాయకులు సయ్యద్ ముస్తాక్, సయ్యద్ జమీల్ ఆధ్వర్యంలో శ్రీనివాసపురం కాంగ్రెస్ మాజీ సర్పంచ్ సురేష్ తో పాటు 50 మంది కాంగ్రెస్ నాయకులు, నాగమ్మ తండా సర్పంచ్ మురళి తో పాటు 10 మంది తండా నాయకులు వేరువేరుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో నాగం తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను ఓడిద్దాం..
## లౌకిక శక్తులను గెలిపిద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామ రెడ్డి

**నారాయణపేట టౌన్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని, లౌకిక శక్తులను గెలిపించాలని నారాయణపేట సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. వెంకటరామ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన సీపీఐ(ఎం) పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వలసలు ఆగాలంటే నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలని ఎన్నో ఉద్యమాలు అఖిలపాఖపార్టీల ఆధ్వర్యంలో చేస్తే స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి పట్టించుకోలేదని విమర్శించారు. కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా ప్రజా ఉద్యమాలపై నిర్బంధాలను ప్రయోగిస్తున్న ఎస్. రాజేందర్‌రెడ్డిని ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం వర్ణిక రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పేట నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ చిట్టెం ఫర్నికా రెడ్డి విజయానికి సిపిఎం పార్టీ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గోపాల్, అంజిలయ్య గౌడ్ ,బలరాం, పుంజనూరు ఆంజనేయులు ,మహేష్ కుమార్ గౌడ్, కాశప్ప, శివకుమార్, బాలప్ప,గోవింద్ రాజు, అశోక్, దస్తప్ప, జోషి, తదితరులు పాల్గొన్నారు.

